సాక్షి పశ్చిమగోదావరి

సోమవారం । 8 । మే । 2023



కొల్లేరులో చెరువుల దందా

ఏలూరు జిల్లాలోని కొల్లేరు అభయారణ్య పరిధిలో అక్రమార్కుల చెరువుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. 8లో



ఉద్యాన పంటల సస్యరక్షణ

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఉద్యాన పంటల సంరక్షణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 8లో



శ్రీవారి పథకాలకు విరాళాలు

ద్వారకాతిరుమల చినవెంకన్న పథకాలకు ముగ్గురు భక్తులు వేర్వేరుగా ఆదివారం రూ.2,51,116లను విరాళంగా అందజేశారు. 8లో

న్యూస్‌రీల్

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పట్టణంలోని 18వ వార్డు వేల్పూరు రోడ్డులోని గూట్ల వారి వీధిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ముఖ్య అతిథిగా పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆలయంలో విశేష పూజాదికాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అన్నసమారాధన జరిగింది.

ఆర్గానిక్ కెమిస్ట్రీకి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జగన్‌మోహన్‌రెడ్డి

పాలకొల్లు సెంట్రల్: కరోనా విపత్తు తర్వాత ఫార్మా రంగం దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ మెంబర్, పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్‌ఆర్ అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ వంటి సబ్జెక్టుల్లో రాణించడం ద్వారా ఫార్మాలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. జాతీయ ఆదాయంలో ఫార్మా రంగం అగ్రగామిగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు శివన్నారాయణ, శైలజ, స్పందన పాల్గొన్నారు.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

పెంటపాడు: జిల్లాలో ఈనెల 10న జరిగే పాలిసెట్–23కు ఏర్పాట్లు పూర్తయినట్టు జిల్లా కో–ఆర్డినేటర్, తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి. ఫణీంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నాలుగు పట్టణాల్లోని 19 కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయని, బాలురు 3,754 మంది, బాలికలు 2,708 మంది హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. హాల్‌టికెట్ రాని వారు పరీక్షా కేంద్రానికి వెళ్లి పొందవచ్చని, మరిన్ని వివరాలకు సెల్ 94901 04336, 93051 77737 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైభవంగా వసంతోత్సవం



చూర్ణోత్సవంలో వడ్లు దంచుతున్న అర్చకులు

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల చినవెంకన్న వైశాఖమాస దివ్య బ్రహ్మోత్సవాలు ఆదివారం విశేష కార్యక్రమాలతో ముగిశాయి. ఉదయం స్వామివారి కల్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు అర్చకులు పూజాదికాలు చేశారు. స్వామి, అమ్మవార్లకు వసంతాలను సమర్పించి, చూర్ణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారిని కీర్తిస్తూ అర్చకులు, మహిళా భక్తులు వడ్లను దంచారు. అనంతరం రాజాధిరాజ వాహనంపై శ్రీవారికి తిరువీధి సేవను నిర్వహించి, భక్తులకు వసంతాలను అందజేశారు.

ద్వాదశ కోవెల ప్రదక్షిణలు

రాత్రి ఉభయ దేవేరులతో శ్రీవారికి ఆలయంలో 12 ప్రదక్షిణలు, 12 సేవా కాలాలు, 12 రకాల పిండి వంటలతో నివేదనలు జరిగాయి. ఒక్కో ప్రదక్షిణకు ఒక్కో సేవాకాలాన్ని నిర్వహించారు. అలాగే ఒక్కో ప్రదక్షిణకు ఒక్కో రకం పిండివంటను ఆరగింపు చేసి స్వామికి హారతులిచ్చారు. అనంతరం శ్రీపుష్ప యాగోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీహరి కళాతోరణం వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ వేడుకలతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

శయన మహావిష్ణువుగా..

శేషపాన్పుపై పవళించిన శ్రీమహావిష్ణువుకు శ్రీదేవి, భూదేవిలు సేవలు చేస్తున్నట్టుగా శయన మహావిష్ణువు అలంకరణలో శ్రీవారు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించారు. ప్రత్యేక అలంకరణలు కూడా ముగిశాయి.



తేతలిలో పరీక్షల తీరును పరిశీలిస్తున్న తహసీల్దార్



భీమవరంలో క్యూలైన్‌లో విద్యార్థులు



విద్యార్థినులను తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రశాంతంగా నీట్

2,084 మంది విద్యార్థుల హాజరు

జిల్లాలో నీట్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. భీమవరం భారతీయ విద్యాభవన్స్ కేంద్రంలో 1,040 మంది విద్యార్థులకు 1,016 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఎల్.రమాదేవి తెలిపారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. అలాగే తణుకులోని నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 1,078 మంది విద్యార్థులకు 1,068 మంది హాజరైనట్టు తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.

– సాక్షి,భీమవరం/తణుకు టౌన్

చదువుల్లో మెరిసి.. ఫలితాలతో మురిసి..

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా

ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో విద్యా విప్లవాన్ని సృష్టిస్తున్నాయి. జిల్లాలోని సర్కారీ బడుల్లో సౌకర్యాలతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాయి. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంలో విద్యాశాఖ చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిచ్చాయి.



భీమవరంలో పీఎస్‌ఎం బాలికల హైస్కూల్

- సత్తాచాటిన సర్కారీ పాఠశాలల విద్యార్థులు
- సత్ఫలితాలనిచ్చిన ప్రభుత్వ చర్యలు
- మెరుగుపడిన విద్యా ప్రమాణాలు

సాక్షి,భీమవరం: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులతో సత్తాచాటారు. జిల్లాలో మొత్తం 20,268 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 9,969 మంది ప్రభుత్వ జెడ్పీ హైస్కూళ్లకు చెందిన విద్యార్థులు ఉన్నారు. మొత్తం 13,362 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 5,052 మంది పాస్ అయ్యారు. వీరిలో సుమారు 3 వేల మంది ప్రథమ స్థానంలో నిలిచారు.

సన్నద్ధత భళా

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రధానంగా పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల నిర్వహణ, పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులకు దత్తత ఇవ్వడం, దాతల సహకారంతో అల్పాహారం అందించడం వంటి చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. అలాగే పబ్లిక్ పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీ నిఘా పెట్టడంతో మంచి ఫలితాలను సాధించారు.

'పది'ంతలు రాణించి..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఫలితాల్లో సత్తాచాటారు. తణుకు జెడ్పీస్కూల్ విద్యార్థిని ముహ్మద్ షబీహ 586 మార్కులతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. కొట్టి కీర్తిశ్రీరంగశివానీ 582 (భీమవరం పొట్టిశ్రీరాములు గరల్స్‌హైస్కూల్), జాన బలరామకృష్ణ 581, పండూరి గీతకశ్రీ 579 (తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట మునిసిపల్ హైస్కూల్), అల్లు ఓంశ్రీసాయిస్వప్న 579 (చినకాపవరం జెడ్పీహైస్కూల్), కొరశిఖ దేవిక 578 (తాడేపల్లిగూడెం మూడో ఎంపీఎల్ హైస్కూల్), టి.సాయి సత్యగీతిక 578 (భీమవరం పొట్టిశ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్), పెండ్యాల నవ్యశ్రీ 578 (నరసాపురం ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ స్కూల్), నడపన దుర్గ 577 (అత్తిలి ఇందిరాగాంధీ జెడ్పీ స్కూల్), వాతాడి రమాదేవి 576 (భీమవరం ఝాన్సీలక్ష్మీబాయి హైస్కూల్) మార్కులు సాధించి మొదటి పది స్థానాల్లో నిలిచారు.

అత్యధిక ఉత్తీర్ణత

పాఠశాల	ప్రాంతం	ఉత్తీర్ణతా శాతం
ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ రెసిడెన్షియల్	నరసాపురం	97.22
జెడ్పీ హైస్కూల్	మాలవానితిప్ప	92.59
జెడ్పీ హైస్కూల్	ఉణుదుర్రు	90.91
జెడ్పీ హైస్కూల్	ఆరవల్లి	89.23
ఏపీఎస్‌డబ్ల్యూఆర్	కడకట్ల	86.52
జెడ్పీ హైస్కూల్	కొమరవరం	85.71

ఇస్రో సైంటిస్ట్ కావాలని..



నాన్న సలీముద్దీన్ ప్రైవేట్ ఉద్యోగి, అమ్మ సాజీద గృహిణి. 586 మార్కులు సాధించా. మా హైస్కూల్‌లోని వసతులు, ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధతో చదువుల్లో రాణించగలిగాను. ఇస్రోలో సైంటిస్ట్ కావాలన్నది నా లక్ష్యం.

–ఎండీ షబీహ, తణుకు జెడ్పీ హైస్కూల్

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా..



నాన్న లేకపోయినా అమ్మ సూర్యకళ కష్టపడి చదివించింది. 582 మార్కులు సాధించా. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బాగా చదివాను. మున్ముందు మరింత శ్రద్ధతో చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడతా.

– కొట్టి కీర్తిశ్రీరంగశివాని, భీమవరం పీఎస్‌ఎం స్కూల్

ట్రిపుల్ ఐటీలో చేరతా..



తండ్రి జగన్మోహన్ ఫ్యాక్టరీలో ఆపరేటర్, తల్లి జ్యోతిలక్ష్మి గృహిణి. 581 మార్కులు సాధించాను. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి మార్కులు వచ్చాయి. ట్రిపుల్ ఐటీలో చేరి కంప్యూటర్ ఇంజనీర్‌గా స్థిరపడతా.

– జె.బలరామకృష్ణ, సుబ్బారావుపేట హైస్కూల్, తాడేపల్లిగూడెం

ఐపీఎస్ కావాలని..



నాన్న చినవెంకటేశ్వర్లు బట్టల షాపులో గుమస్తా, తల్లి లక్ష్మీ రాజ్యం గృహిణి. 578 మార్కులు సాధించా. ఐపీఎస్ నా కల. మా పాఠశాలలో గతంలో కంటే వసతులు బాగున్నాయి. ఇంగ్లిష్ మీడియం కూడా ఉంది.

– త్రివేది సాయిసత్యగీతిక, పీఎస్‌ఎం గరల్స్ హైస్కూల్, భీమవరం

ఇంజనీర్ అవుతా..



తండ్రి రామకృష్ణ టైలర్, తల్లి విజయదుర్గ గృహిణి. 579 మార్కులు సాధించా. మా పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుల్లో రాణించా. ట్రిపుల్ ఐటీలో చేరి ఇంజనీర్ కావాలన్నదే నా కల.

– పి.గీతికశ్రీ, సుబ్బారావుపేట హైస్కూల్, తాడేపల్లిగూడెం

ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో..



తండ్రి హరిప్రసాద్ డ్రైవర్, తల్లి శ్యామలాదేవి గృహిణి. 576 మార్కులు సాధించాను. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో మమ్మల్ని చదివించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్నదే నా ఆశయం.

– వాతాడి రమాదేవి, ఝాన్సీలక్ష్మీబాయి మున్సిపల్ హైస్కూల్, భీమవరం

12న ఉద్యాన వర్సిటీ స్నాతకోత్సవం

గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక



తాడేపల్లిగూడెం : వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ స్నాతకోత్సవం ఈనెల 12న జరుగనుంది. ముఖ్య అతిథిగా చాన్సలర్ హోదాలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు. వర్సిటీలో జరిగే స్నాతకోత్సవానికి తొలిసారిగా గవర్నర్ హాజరుకానుండటంతో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ పర్యటనకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమం ఖరారైంది.

గవర్నర్ పర్యటన సాగేదిలా..

ఉదయం 11 గంటలకు గవర్నర్ వెంకట్రామన్నగూడెం చేరుకుంటారు. 11.05 గంటలకు గ్రూపు ఫొటో కార్యక్రమానికి కార్యక్రమానికి హాజరవుతారు. 11.10 గంటలకు స్నాతకోత్సవ వేదికపై కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. 11.17 గంటలకు స్నాతకోత్సవ ప్రకటన చేస్తారు. 11.18 గంటలకు వర్సిటీ ఉపకులపతి తోలేటి జానకీరామ్ స్వాగతం పలుకుతారు. 11.23 గంటలకు బెస్టు సైంటిస్టు, బెస్ట్ టీచర్ అవార్డులను గవర్నర్ అందిస్తారు. పీహెచ్‌డీ డిగ్రీలు, బంగారు పతకాలను 27 మందికి ఇస్తారు. 11.58 గంటలకు వర్సిటీ ప్రచురణలు ఐదింటిని గవర్నర్ విడుదల చేస్తారు. మధ్యాహ్నం 12.03 గంటలకు నీతిఆయోగ్ సభ్యుడు డాక్టర్ రమేష్ చంద ప్రసంగిస్తారు. 12.13 గంటలకు స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. 12.40 గంటలకు గవర్నర్ ఉద్యానవర్సిటీ నుంచి బయలుదేరతారని వర్సిటీ అధికారులు ఆదివారం తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పోడూరు: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని, రైతులెవ్వరూ అధైర్యపడవద్దని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కవితం ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆమె తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు, రైతుల వివరాలు, తేమ యంత్రం, రిజిస్టర్లను పరిశీలించారు. రైసుమిల్లుల వద్దకు ధాన్యాన్ని రైతులు తరలిస్తున్నారా.. లేదా బయటి వ్యక్తులు తరలిస్తున్నారా.. పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. రోడ్ల పక్కల ధాన్యం నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు తరలించేలా చూడాలన్నారు. అకాల వర్షాలతో చేపట్టాల్సిన చర్యలను, ధాన్యం కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులను ఇబ్బంది పెట్టిన తొమ్మిది రైసు మిల్లులను సీజ్ చేసినట్టు చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి వి.ఆదిశేషు, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ, ఆర్‌ఐ కె.రాంబాబు ఉన్నారు.

ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ

భీమవరం (ప్రకాశంచౌక్): మండల ప్రత్యేకాధికారులు వారం పాటు మండలాల్లో ఉంటూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షించాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైసు మిల్లులో ఒక ఈవోపీఆర్డీని నియమించి ధాన్యం దిగుమతిలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ట్రక్‌షీట్ జనరేట్ అయిన తర్వాత రైతులెవ్వరూ మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఉంటే జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ నంబర్‌కు 8121676653 తెలియజేయాలని రైతులకు సూచించారు. రైతులకు అన్నివిధాలా అండగా ఉంటామని కలెక్టర్ అన్నారు.

ఏటిగట్టు పటిష్టతకు శ్రీకారం

- రూ.27 కోట్లతో పనులు
- వేసవిలోపు పూర్తిచేయాలని నిర్ణయం
- గోదావరి వరద ముంపు నుంచి రక్షణ



నరసాపురంలో గోదావరి ఏటిగట్టు పనులు చేస్తున్న దృశ్యం

నరసాపురం: నరసాపురంలో బలహీనంగా ఉన్న గోదావరి ఏటిగట్టును శాశ్వతంగా పటిష్ట పరిచే పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఏటిగట్టు శాశ్వత రక్షణకు ప్రభుత్వం రూ.26.32 కోట్లు మంజూరు చేసింది. గతేడాది ఆగస్టులో వచ్చిన వరదల సమయంలో నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ముంపు భయంతో ఉన్నారు. దీంతో ప్రభుత్వం రూ.56.60 లక్షలతో పట్టణంలోని పొన్నపల్లి వద్ద పనులు చేపట్టింది. అయితే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేశారు. జీఓ 2085 ద్వారా రూ.26.32 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు పనులు ప్రారంభం కాగా వేసవి ముగిసేలోపు పనులు పూర్తిచేయాలని ఆదేశాలిచ్చారు.

400 మీటర్ల మేర కాంక్రీట్ వాల్

పొన్నపల్లి ఏటిగట్టు పొడవునా వలంధర్ రేవు వరకు 400 మీటర్ల మేర గట్టును పటిష్టం చేస్తున్నారు. ప్లస్ 1, ప్లస్ 4 పద్ధతిలో కాంక్రీట్ వాల్ నిర్మిస్తున్నారు. అలాగే గోదావరి పొడవునా స్లూయిస్ మరమ్మతులకు రూ.8.65 కోట్లు మంజూరయ్యాయి. దర్బరేవు, చిట్టవరం, గొంది స్లూయిస్‌లు, ఈ ప్రాంతాల్లో పాడైన లాకులు మరమ్మతుల పనులు కూడా త్వరలో చేపట్టనున్నారు. దీంతో పాటు ఐదు తూములు, ఇసుక ర్యాంపు వద్ద లాకులు పటిష్టత, స్లూయిస్‌ల గేట్ల మరమ్మతులకు రూ.45 కోట్లతో గత ఏడాది ప్రతిపాదనలు చేశారు. ఆ నిధుల మంజూరుకు కూడా ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రయత్నిస్తున్నారు.

వర్షాకాలం.. భయం భయం

గోదావరి గట్టు పొడవునా ఉన్న గ్రామాలు, పట్టణవాసులు వర్షాకాలంలో భయంతో గడపాల్సిన పరిస్థితి. గతేడాది జూలై, ఆగస్టులో వచ్చిన వరదలతో ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత టీడీపీ పాలకులు ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్యను పట్టించుకోలేదు. వైఎస్సార్ హయంలో జరిగిన డెల్టా ఆధునికీకరణ పనులతో సమస్య కొంత వరకూ తీరినా, తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు పట్టించుకోకపోవడంతో సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. గతేడాది వరదలతో పట్టణంలోని పల్లపు ప్రాంతాలు నీటమునగడంతో పాటు పొన్నపల్లి ప్రాంతంలో ఏటిగట్టు కోతకు గురయ్యింది. గోదావరి వెంబడి ఫుట్‌ఫాత్, రెయిలింగ్ నీటి ప్రవాహానికి జారిపడ్డాయి. దీంతో అప్పట్లో రక్షణ చర్యలు చేపట్టడంతో ప్రమాదం తప్పింది.

వరద భయం లేకుండా చర్యలు



పనులకు భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం ప్రాంతంలో గోదావరి ఏటిగట్టు పటిష్టతకు ప్రభుత్వం ఏడాదికాలంలో రూ.30 కోట్లు ఖర్చు చేయనుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. పట్టణంలో గోదావరి ఏటిగట్టు శాశ్వత పటిష్టతలో భాగంగా వాల్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేలా పనులు ప్రారంభించామన్నారు. పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వరద వచ్చినా ప్రజలు భయపడాల్సిన పనిలేదన్నారు. నరసాపురం నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో గోదావరి లాకులు, స్లూయిస్‌ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బర్రి శంకరం, మల్లాడి బుజ్జి, కావలి నాని, చిట్టూరి కృష్ణ,వల్లభాని శేఖర్, కన్జర్వెన్సీ అధికారులు పాల్గొన్నారు.

శాశ్వతంగా పటిష్ట పరిచేలా..



నరసాపురం పట్టణ పరిధిలో పొన్నపల్లి నుంచి వలంధర్‌రేవు వరకూ ఏటిగట్టును శాశ్వతంగా పటిష్ట పరిచే పనులు మొదలు పెట్టాం. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేస్తాం. వేసవి ముగిసి వర్షాలు పడే నాటికి పనులు పూర్తి చేయాలనే దిశగా పర్యవేక్షిస్తాం. గతేడాది రూ 56.60 లక్షలతో చేసిన తాత్కాలిక మరమ్మతు పనులు కూడా ఫలితాన్ని ఇచ్చాయి.

– కేవీ సుబ్బారావు, కన్జర్వెన్సీ ఏఈ, నరసాపురం

క్లుప్తంగా

'గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్' కార్యదర్శిగా మామిడి


మామిడి బాబు

పాలకొల్లు సెంట్రల్: ఏపీ గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా పాలకొల్లుకు చెందిన క్షీరపురి అన్నదాన సమాజం చైర్మన్ మామిడి వెంకటేశ్వరరావు (బాబు) ఎంపికయ్యారు. ఆదివారం ఒంగోలులో ఏ1 గ్రాండ్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మామిడి బాబును రాష్ట్ర సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావును పట్టణ గోల్డ్, సిల్వర్ మార్కెట్ వ్యాపారస్తులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: కుమార్తె అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు ఆదివారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం జీలుగుమిల్లికి చెందిన వ్యక్తికి ఇద్దరు కుమార్తెలు. రెండో కుమార్తె జంగారెడ్డిగూడెంలోని ఓ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 4న వ్యక్తి భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి వెంకట్రామానుజపురంలోని అత్తింటికి వెళ్లాడు. 6వ తేదీ రాత్రి నుంచి రెండో కుమార్తె కనిపించలేదు. కుమార్తె అదృశ్యంపై జీలుగుమిల్లి మండలం దర్భగూడానికి చెందిన కలపాల నాగరాజు అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొల్లేరులో ఆగని చెరువుల దందా

- అభయారణ్యంలో నిరాటంకంగా అక్రమ తవ్వకాలు
- అటవీ శాఖ అధికారుల తీరుపైనా అనుమానాలు


ప్రత్తికోళ్లలంక వద్ద అభయారణ్యంలో పొక్లెయిన్‌తో తవ్వకాలు చేస్తున్న దృశ్యం

ఏలూరు రూరల్: కొల్లేరు అభయారణ్య పరిధిలో అక్రమార్కుల చెరువుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. నేటికీ అభయారణ్యంలో చేపల చెరువుల అక్రమ తవ్వకాలు సాగుతుండటంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏలూరు మండల పరిధిలోని ఓ గ్రామ సర్పంచ్ వర్గీయులు అభయారణ్యంలో గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు చేస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపారా అనే సందేహం సర్వత్రా వ్యక్తమవుతోంది. కొద్దిరోజుల క్రితం అధికారులు తవ్వకాలను అడ్డుకున్నా నేడు వీటివైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. అక్రమార్కులు శుక్ర, శని, ఆదివారం పెద్ద సంఖ్యలో కూలీలను ఏర్పాటు చేసుకుని తవ్వకాలు కొనసాగించారు. కైకలూరు, భీమవరం, విజయవాడ నుంచి యంత్రాలను లారీలపై అభయారణ్యంలోనికి తరలించారు. గతవారం ఈ యంత్రాలను అధికారులు మాధవాపురం చెక్‌పోస్టు వద్ద అడ్డుకుని వెనక్కి పంపించడం తెలిసిందే. మళ్లీ ఈ యంత్రాలన్నీ అభయారణ్యంలో ప్రత్యక్షం కావడం గమనార్హం. మరోపక్క తవ్వకాలు ఇతరులు కంటపడకుండా అక్రమార్కులు గ్రామ సరిహద్దుల వద్ద మనుషులను కాపలా పెట్టారు.

టీడీపీ హయాంలోనే చెరువుల తవ్వకం

ఈ వివాదాస్పద చెరువుల కారణంగా ఎనిమిదేళ్ల క్రితం గ్రామంలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. టీడీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహకారంతో ఈ చెరువులు తవ్వించారు. 2014లో ఈ చెరువుల ద్వారా వచ్చే కోట్ల రూపాయలు ఆదాయంపై గ్రామస్తులు, సర్పంచ్ వర్గీయుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. గ్రామప్రజలు నెలలు తరబడి దీక్షలు, ఆందోళన చేపట్టారు. సర్పంచ్‌ను శిక్షించాలని నాటి టీడీపీ మంత్రులకు సైతం ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేకపోయింది.

మేనాలో షికారు


పల్లకీలో ఊరేగుతున్న పెళ్లికూతురు

నేటి ఆధునిక యుగంలోనూ పూర్వ సంప్రదాయాలను గుర్తు చేస్తూ పెళ్లికూతురును పల్లకీలో ఊరేగించారు. మొగల్తూరుకు చెందిన అనంతపల్లి బాబు, భానురేఖల కుమార్తె లక్ష్మీకాంతం భవ్య అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. ఆమె వివాహం ఈనెల 10న జరగనుండగా, ఆదివారం పెళ్లికుమార్తెను చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పేరంటానికి పెళ్లి కుమార్తెను స్వగృహం నుంచి రాజభటుల వేషంలో ఉన్న వ్యక్తులు వెంట రాగా బోయలు మోస్తున్న పల్లకీలో మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ తీసుకువచ్చారు. దీనిని గ్రామస్తులంతా ఆసక్తిగా తిలకించారు. - మొగల్తూరు

ఆబోతు దాడిలో వృద్ధుడి మృతి


పెచ్చెట్టి శ్రీరామ్మూర్తి మృతదేహం


పెనుమదంలో ఆబోతును బంధించిన దృశ్యం

పోడూరు: మతిస్థిమితం లేని స్థితిలో ఆబోతు వీరంగం చేసి దాడి చేయడంతో ఒక వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. కాగా వెటర్నరీ, ఫైర్ సిబ్బంది ఆంబోతును బంధించగా కొంతసేపటికే అది ప్రాణాలు విడిచింది. పోడూరు మండలం మట్టపర్రు శివారు చినపాలెం గ్రామంలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పెనుమదం శివారు అల్లంగుంట ప్రాంతంలో చాలాకాలంగా ఒక ఆబోతు సంచరిస్తోంది. అయితే మతిస్థిమితం కోల్పోవడంతో రెండురోజులుగా దూకుడుగా ప్రవర్తిస్తోంది. అల్లంగుంట పక్క గ్రామమైన మట్టపర్రు చినపాలెం శివారులో పెచ్చెట్టి శ్రీరామమ్మూర్తి (76) ఉదయం 5.30 గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు రోడ్డుపై నడచి వెళుతుండగా ఆ ప్రాంతంలోనే రోడ్డుపై వెళుతున్న ఆబోతు అతనిపై ఒక్కసారిగా దాడి చేసింది. కొమ్ములతో వృద్ధుడిని ఎత్తి కిందపడేసింది. ఈ ఘటనతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. వృద్ధుడిపై దాడి చేస్తున్న సమయంలో కొందరు స్థానికులు పెద్దగా కేకలు వేయడంతో ఆబోతు అల్లంగుంట వైపు కొబ్బరితోటల్లోకి వెళ్లిపోయింది. పాలాల్లో కోళ్ల సీతయ్యకు చెందిన రెండు ఆవులు, గుబ్బల వెంకటేశ్వరరావుకు చెందిన ఒక గేదెపై కూడా ఆంబోతు దాడి చేసి గాయపర్చింది. ఆ తరువాత గ్రామస్తులు విశ్వప్రయత్నం చేసి దాన్ని తాళ్లతో బంధించారు. కొద్దిసేపటికే తాళ్లను తెంచుకుని ఆబోతు పారిపోయింది. దీంతో గ్రామస్తులు పాలకొల్లు ఫైర్‌స్టేషన్‌కు, వెటర్నరీ అధికారులకు సమాచారం ఇచ్చారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్, ఫైర్‌సిబ్బంది గ్రామానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి ఆబోతును పట్టుకుని మత్తు మందు ఇచ్చి బంధించారు. మధ్యాహ్నం ఆబోతు కూడా చనిపోయింది. ఆంబోతు దాడిలో మృతి చెందిన శ్రీరామ్మూర్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చనిపోయిన ఆబోతు కళేబరాన్ని పెనుమదం పంచాయతీ సిబ్బంది ఖననం చేశారు.

ఉద్యాన పంటల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోండి

నూజివీడు: తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఉద్యాన పంటల సంరక్షణకు రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టం జరగకుండా నివారించవచ్చని నూజివీడు ఉద్యాన శాఖ అధికారిణి ఆర్.హేమ అన్నారు. పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఆమె వివరించారు. తుపాను వల్ల భారీ వర్షాలు పడినట్లయితే వీలైనంత త్వరగా చేలల్లో చేరిన అధిక నీటిని బయటకు మళ్లించాలని, వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా చెట్ల మధ్య దున్నినట్లయితే నేల ఆరిపోయి చెట్లు కోలుకుంటాయన్నారు. పెను గాలులకు పక్కకు ఒరిగిన చెట్లను పైకి లేపి మట్టి ఎగదోసి ఊతమివ్వాలి. మామిడి తోటల్లో కోతకు సిద్ధంగా ఉన్న కాయలను కోసి మార్కెట్‌కు తరలించాలి. ఒకవేళ కొమ్మలు విరిగితే అక్కడికి కోసి పైభాగంలో బోర్డో పేస్టును గాని, కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను గాని పూతగా పూయాలి. చెట్లు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, బోరాక్స్ 1.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. వేర్లను తెగుళ్ల నుంచి కాపాడటానికి కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి మొదళ్లలో పోయాలి. అలాగే అరటి మొక్కలు మూడు నెలల వయస్సు కంటే తక్కువ ఉండి మూడడుగుల లోతు నీళ్లలో మునిగితే నేల ఆరిన తరువాత కొత్తపిలకలను నాటుకోవాలి. గొర్రుతో అంతరసేద్యం చేసి మొక్కకు 100 గ్రాముల యూరియా, 80 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను 2 నుంచి 3 సార్లు 20 నుంచి 25 రోజుల వ్యవధిలో వేసుకోవాలి. ఆకులు, గెలలపై పొటాషియం నైట్రేట్‌ను లీటరు నీటికి 5 గ్రాములు కలిపి వారంలో 3 నుంచి 4 సార్లు పిచికారీ చేయాలి. సగం తయారైన అరటి గెలను ఎండిన ఆకులతో కప్పి ఉంచి 15 రోజుల లోపు కోసి మార్కెట్ చేసుకోవాలి. వెదురు బొంగులతో ఊతమిచ్చి మొక్కలు పడిపోకుండా చూసుకోవాలి. దుంపకుళ్లు నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క చుట్టూ తడిచేటట్లుగా నెలలో పోయాలని సూచించారు.

త్వరలో జాతీయ చిత్రంగా 'జై బాలాజీ'

దర్శకుడు ఉదయభాస్కర్ వెల్లడి


పువ్వాడ ఉదయ భాస్కర్, సినీ, టీవీ దర్శకుడు

ఆకివీడు : తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడి ఏడుకొండలు ఎలా, ఎందుకు, ఎప్పుడు ఏర్పడ్డాయి అనే అంశం ప్రధాన ఇతివృత్తంగా 'జై బాలాజీ' చిత్రాన్ని జాతీయ స్థాయిలో నిర్మిస్తున్నట్లు ప్రముఖ దర్శకుడు పువ్వాడ ఉదయభాస్కర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో ఆదివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను పౌరాణిక, సాంఘిక చిత్రాలు అనేకం నిర్మించానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డులు కూడా పొందానని తెలిపారు. వేంకటేశ్వరస్వామిని మన రాష్ట్రానికి, తమిళనాడు, సరిహద్దు రాష్ట్రాలకు ఏడుకొండలవాడుగా, శ్రీవారుగా, కలియుగ దైవంగా భావించి కొలుస్తామన్నారు. ఉత్తర భారతంలో మాత్రం వేంకటేశ్వరుడిని బాలాజీగానే కొలుస్తారన్నారు. అదే పేరుతో జాతీయ స్థాయిలో గోవర్దన్ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రధాన తారాగణంగా అశుతోష్ రాణా, జయప్రద, జయసుధలు నటిస్తున్నారని వివరించారు. పూర్తి సెట్‌లతో నిర్మించే చిత్రంలోని నాలుగు పాటలను ఇండోనేషియాలోని బాలిలో చిత్రీకరించనున్నట్లు చెప్పారు. ఈ చిత్రం తరువాత 'శ్రీ పాద వల్లభ' అనే చిత్రాన్ని తీయనున్నట్టు తెలిపారు. పిఠాపురం శ్రీపాద వల్లభుని చరిత్ర, పిఠాపురం, కురుపురం ప్రాంతాల్లో చిత్రీకరిస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దర్శకత్వం వహించిన 'డిఫరెంట్' అనే ఆంగ్ల చిత్రం జూన్ తరువాత ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తామని ఉదయభాస్కర్ వివరించారు.

శ్రీవారి పథకాలకు రూ.2.51 లక్షల విరాళాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన, శాశ్వత గోసంరక్షణ పథకాలకు ముగ్గురు భక్తులు వేర్వేరుగా ఆదివారం రూ.2,51,116 లను విరాళంగా అందజేశారు. ఏలూరు జిల్లా వట్లూరుకు చెందిన బొప్పన పూర్ణచంద్రరావు నిత్యాన్నదాన పథకానికి రూ.50 వేలు, శాశ్వత గోసంరక్షణ పథకానికి మరో రూ. 50 వేలు వెరసి రూ.ఒక లక్ష, అలాగే కలిదిండికి చెందిన కళా మురళీకృష్ణ, వసుంధర దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,116, తెనాలికి చెందిన కన్నిగంటి పావని నిత్యాన్నదాన పథకానికి రూ.50 వేలను ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఏఈఓ పి.నటరాజారావు విరాళం బాండ్ పత్రాలను అందించారు.

బాల్య వివాహ ఘటనపై కేసు నమోదు

టి.నరసాపురం: బాల్య వివాహం ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. టి.నరసాపురంలో ఈ నెల 5న 14 ఏళ్ల బాలికను ఆమె తల్లితండ్రులు, కొందరు పెద్దలు ఎన్‌టీఆర్ జిల్లా మైలవరం మండలానికి చెందిన 19 ఏళ్ల రాచగిరి చంటిబాబుతో బాల్య వివాహం చేశారు. ఈ సంఘటనపై టి.నరసాపురం తహసీల్దార్ జేవీ సుబ్బారావు ఫిర్యాదుతో ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం బాలిక తల్లిదండ్రులు, పెళ్లి చేసుకున్న యువకుడు, యువకుడి తల్లిదండ్రులు, పెళ్లి జరిపించిన పెద్దలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

త్వరలో యూత్ బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

ఏలూరు రూరల్: జాతీయ యూత్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు జూన్‌లో జరగనున్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్ అసోసియేషన్ కార్యదర్శి గవ్వ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి అనుగుణంగా మే మూడో వారంలో స్టేట్‌లెవెల్ యూత్ బాస్కెట్‌బాల్ పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు క్రీడాకారులు సిద్ధంగా ఉండాలన్నారు. త్వరలో ఎంపిక పోటీలు చేపడతామన్నారు. 2007 జనవరి ఒకటో తేదీ తర్వాత పుట్టిన క్రీడాకారులు మాత్రమే అర్హులను వెల్లడించారు.

క్లుప్తంగా

ఉత్సాహంగా చదరంగం పోటీలు



చదరంగం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

తణుకు టౌన్: రోటరీ యువజన మాసోత్స వాల్లో భాగంగా ఆదివారం పాఠశాలల విద్యార్థు లకు చదరంగం పోటీలను నిర్వహించినట్లు రోటరీ కార్యదర్శి జీ సుధాకర్ తెలిపారు. ఆది వారం తణుకులోని రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన చదరంగం పోటీలను రోటరీ అధ్యక్షుడు బసవ రామకృష్ణ ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. జూనియర్స్, సీనియర్ విభాగాలుగా నిర్వహిం చిన ఈపోటీల్లో చదరంగం క్రీడా గ్రాండ్ మాస్టర్ కుడిపూడి చరణ్ పర్యవేక్షించారు. కార్యక్రమం లో రొటేరియన్లు ఎండీ లియాఖత్ ఆలీ, అక్కిన కాశీ, రెడ్డి రంగారావు, కేటీవీ రెడ్డి, జీ రామకృష్ణ, వీ హనుమంతరావు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకులోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సం యుక్త ఆధ్వర్యంలో సంచార వైద్యశాల ద్వారా సంచార వైద్యశాల ద్వారా ఆదివారం 10 మం దికి ఉచిత వైద్య సేవలు అందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ కరుణాకర్ చౌదరి తెలిపారు. సంచార వైద్య శాల ద్వారా ప్రముఖ నేత్ర వైద్యుడు హుస్సేన్ అహ్మద్, జనరల్ వైద్యుడు సుంకవల్లి రామకృష్ణ తణుకు పట్టణం , మండపాక, వేల్పూరులో 10 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సంఘ సభ్యులు ఆకెళ్ల సుబ్రహ్మణ్యం ఆర్థిక సహాయం తో ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి కేవీ సత్య నారాయణ, కోశాధికారి ఆర్జి భాస్కరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆఫ్‌లైన్ విధానంలో తరలించండి


కంతేరులో ధాన్యం రాసులను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఇరగవరం: కోసిన ధాన్యాన్ని రైతులు వెంటనే దగ్గరలో ఉన్న రైస్ మిల్లులకు ఆఫ్‌లైన్ విధానం లో తరలించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేంకటేశ్వరరావు సూచించారు. ఆది వారం ఇరగవరం మండలంలోని కంతేరు, కాకిలేరు గ్రామాల్లో పర్యటించి ధాన్యం రాసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రైతులు వరి కోతలు పూర్తి చేయాలని సూచించారు. మం డల వ్యవసాయ శాఖ అధికారి రాఘవేంద్ర రావు, రైతులు పాల్గొన్నారు.

14న హనుమాన్ పతాక వాహన యాత్ర

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని హౌసింగ్‌బోర్డు దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి 14వ తేదీ ఆదివారం హనుమాన్ పతాక వాహన యాత్ర నిర్వహి స్తున్నట్లు ఆలయ కార్యదర్శి ఆకుల నరసిం హమూర్తి వెల్లడించారు. ఏకాదశ రుద్రాభిషే కాలు, సింధూర అర్చన, సువర్చల సమేత ఆం జనేయస్వామి కల్యాణం నిర్వహిస్తామని వెల్ల డించారు.

ఉపాధి కూలీల హక్కులపై ఐక్య పోరాటం

తాడేపల్లిగూడెం రూరల్: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేస్తోందని, వాటికి వ్యతిరేకంగా కూలీలు ఐకమత్యంతో పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు పిలుపునిచ్చారు. ఆది వారం మండలంలోని నవాబుపాలెంలో ఉపాధి హామీ పథకం పని ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గుడివాడ ఏసు, ఆశీర్వాదం, నూతం గి సూర్యారావు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొగల్తూరు: నరసాపురం మండలం లక్ష్మణేశ్వ రం, మొగల్తూరులోను సోమవారం చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పలు అభివృద్ధి పను లకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు చీఫ్ విప్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. లక్ష్మణే శ్వరంలో రూ.2.70 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన, మొగల్తూరు సత్రవుపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, అబ్రహంపేటలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవ నాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు సేవలు చిరస్మరణీయం


అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


తణుకులో అల్లూరి సీతారామరాజు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ జ్యోతి, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్ర మాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్ట ణంలోని ఆర్టీసీ బస్సు డిపో వద్ద నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. బాలబొమ్మల శ్రీనివాస్ అధ్యక్షత వహిం చారు. జిల్లా నూతన గవర్నర్ గట్టిం మాణిక్యాల రావు జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజులు మాట్లాడుతూ అల్లూరి జీవిత విశేషాలను, ఆయన చేసిన పోరాటాలను వెల్లడించారు. నూకల నాగమ ల్లేశ్వరరావు, కుందుం వెంకటేశ్వరరావు, యర్రా ఆం జనేయస్వామి, కె.సాయి సత్యనారాయణ రాజు, ప్రసాద్ మూర్తి రాజు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

తాడేపల్లిగూడెం (టీఓసీ): అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, ప్రగతిశీల కార్మిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మెరుపు జాన్‌రాజు, బి.కృష్ణ, మేరీ, దాట్ల జగన్నాథరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

తణుకు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు కోసం పోరాటం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అమర వీరుల భవనం వద్ద అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని కార్యకరమం నిర్వహిం చారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీ ఎం నాయకులు గార రంగారావు, ఎ.అజయకుమారి, కామన మునిస్వామి, పి.దక్షిణామూర్తి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

బ్రిటిష్ సామ్రాజ్య పాలకులకు వెన్నులో వణుకు పుట్టించిన పోరాట యోధుడు అల్లూరి సీతారా మరాజు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పల స్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరిం చుకుని వీరనారాయణ కూడలిలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. సీపీఐ నాయకులు గుబ్బల వెంకటేశ్వ రరావు, నూనె రాధాకృష్ణ పాల్గొన్నారు.

రైతులకు పట్టాలివ్వాలి


పెదతాడేపల్లిలో బహుజన సేన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రవిప్రకాష్

తాడేపల్లిగూడెం రూరల్: ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న రైతులకు సాగు పట్టాలివ్వాలని బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆది వారం మండలంలోని పెదతాడేపల్లిలో బహుజన సేన జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శానికి జిల్లా అధ్యక్షుడు చీలి మోహనరావు అధ్య క్షత వహించారు. బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకట్రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మధుమంచి విజయ, లీగల్ సెల్ అధ్యక్షుడు తేళ్ళ జోసఫ్, మండల అధ్యక్షుడు చీలి రాజు, పట్టణాధ్యక్షుడు నేలపాటి వెంకటకుమార్, పెదతాడేపల్లి గ్రామ ఉపాధ్య క్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

రైతులు 'మినీ మిల్లు'ను సద్వినియోగం చేసుకోవాలి


పెంటపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మినీమిల్లును పరిశీలిస్తున్న అధికారులు

పెంటపాడు: ధాన్యంలో నూకలు శాతం ఖచ్చితంగా తెలిపే మినీ మిల్లు సౌకర్యాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జునరావు కోరారు. ఆదివారం పలు రైసుమిల్లుల పరిశీలనలో భాగంగా తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఏవో పార్థసారధితో కలిసి ఆయన పలు గ్రామాల్లో రైసు మిల్లులను పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మినీ మిల్లును ఆయన పరిశీలిం చారు. రైతులను మిల్లర్లు మోసం చేయకుండా ఉం డేందుకు ఈ మినీ మిల్లును రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసామన్నారు. ఈ మిల్లులో 20 సెకన్లు ధాన్యం మర పట్టిస్తే వాటిలో నూకల శాతాన్ని ఖచ్చితంగా తెలుపుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈ మినీ మిల్లును రైతులకు అందుబాటులో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డీటీలు కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పెంట్లమ్మ జాతర


పెంట్లమ్మ పూరిగుడి వద్ద కుంభనివేదన


ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పెంటపాడు: ఏడేళ్లకు ఒకసారి నిర్వహించనున్న పెంటపాడు పెంట్లమ్మ అమ్మవారి జాతర మహో త్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భం గా శనివారం రాత్రి అమ్మవారి పూడి గుడి వద్ద కుంభ నివేదన చేసారు. గ్రామ పొలిమేరల్లో పర గంగను సాగ నంపారు. ఆదివారం తెల్లవారు జాము వరకు ఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ బేసిక్ స్కూలు ఆవరణలో ప్రవాసాంధ్రుడు వెల గల సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బాణసంచాను కాల్చారు. అమ్మవారి దర్శనాల కోసం భారీ సంఖ్యలో భక్తులు పుట్టిల్లు అయిన పూరి గుడి, మెట్టినిల్లు సంఘం మేడ ప్రాంతాల వద్ద ఉన్న ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. ఊరి ఆడపడుచులతో గ్రామం కళకళలాడింది. తీన్ మార్ డప్పులు, బాణసంచా కాల్పులు, గరగన్ను త్యాలు, కాళికా వేషధారణలతో గ్రామంలో సం దడి నెలకొంది. ఆదివారం అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు.

మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి


డీఎన్నార్ కళాశాల ఆవరణలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: మహనీయుల జీవితాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని డీఎన్నార్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకట నరసింహ రాజు, గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) అన్నారు. దంతులూరి నారాయణరాజు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి, విశ్వకవి రావీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకుని డీఎన్నార్ కళాశాల ఆవరణలోని వీరి విగ్రహాలకు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా యణరాజు ఆశయాలకు అనుగుణంగా సామాన్యు లకు సైతం అతితక్కువ ఫీజుతో విద్యాఅవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి, కళాశాల పాలకవర్గ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

సచివాలయ సందర్శన


మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు సత్కరిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కె.కన్నబాబు ఆదివారం సాయంత్రం నరసాపురం మండలం చిట్టవరం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ నెల 19 నుంచి ప్రారంభంకానున్న 'జగన న్నకు చెబుదాం' కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ పర్యటనకు వచ్చారు. స్పందన అర్జీల పనితీరు, పరిష్కారం, సచివాలయల ద్వారా ప్రజలకు అందు తున్న సేవలు, లోటుపాట్లు కంప్యూటర్‌లోని రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. తొలుత కన్నబాబు, చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు శాఖా పరంగా పలు విషయాలు చర్చించుకున్నారు. నరసాపురం మండలం లిఖితపూడిలో నిర్మాణంలో ఉన్న ఆక్వా యూనివర్శిటీ పనులను పరిశీలించేందుకు రావాలని కన్నబాబును ప్రసాదరాజు కోరారు. త్వర లోనే వస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆప్‌కాబ్ మాజీ చైర్మన్ అంగ్రాజు చల్లారావు కమిషనర్ కన్నబాబును శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫాజిల్, ఎంపీడీఓ శివప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

13న హనుమాన్ చాలీసా పారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న జిన్నూరు సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు

పోడూరు: మండలంలోని జిన్నూరు గ్రామంలో ఈ నెల 13, 14 తేదీల్లో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే హనుమాన్ ఛాలీసా పారాయణ, రథయాత్ర కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని జిన్నూరు సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు పిలుపునిచ్చారు. జిన్నూరు గ్రామంలో 22 దేవాలయాల కమిటీలు, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ ఛాలీసా, రథయాత్ర కార్యక్రమాలపై శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ ప్రాంగణంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి అధ్యక్షత వహించిన డీటీడీసీ బాబు మాట్లా డుతూ ఈ నెల 13న ఉదయం హనుమాన్ ఛాలీసా పోటీలు, సాయంత్రం పాలకొల్లు–జిన్నూరు గ్రామాల మధ్య రథయాత్ర నిర్వహించనున్నట్లు తెలి పారు. 14న ఉదయం 9గంటలకు భద్రాచలంలోని స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం, 108 జంటలతో కల్యాణం జరిపించను న్నట్లు చెప్పారు. కల్యాణం అనంతరం అన్నస మారాధన, సాయంత్రం 108 సార్లు హనుమాన్ ఛాలీసా పారాయణ, అనంతరం పోటీల్లోని విజేత లకు బహుమతి ప్రధానోత్సవం జరుపనున్నట్లు తెలి పారు. సొసైటీ మాజీ చైర్మన్ పెన్మెత్స రాము, భూప తిరాజు సూర్పరాజు, ధర్మపరిరక్షణ సమితి అధ్యక్షులు గాదె వెంకన్న, సభ్యులు తోట రాంబాబు, అంచట వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు ఆరేడులో గడపగడపకు మన ప్రభుత్వం

ఉండి: మండలంలోని ఆరేడు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలమూరి కృష్ణ ఆదివారం విలేక రులకు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సిం హరాజు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించే ఈ కార్యక్రమం పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి వేసవి శిక్షణ తరగతులు

వీరవాసరం/ఉండి: స్థానిక శాఖా గ్రంథాలయాల్లో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహి స్తామని వీరవాసరం గ్రంథపాలకులు బత్తుల హను మంతరావు, ఉండిలో గ్రంథాలయ అధికారి ఎన్‌సీ హెచ్ రామకృష్ణ వేరువేరుగా ఆదివారం విలేకరు లకు తెలిపారు. మే 8 సోమవారం నుంచి జూన్ 11వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణా తరగ తులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

ఆకివీడు: మండలంలోని పెదకాపవరం గ్రామానికి చెందిన డొల్ల ఆశ తన భర్త నర్సింహ, అత్త పద్మ, ఆడపడుచు తామరపల్లి లుదియా లు వేధిస్తు న్నారని ఆదివారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కే.రాజారెడ్డి చెప్పారు. భర్త నర్సింహ తాగి వచ్చి ప్రతీ రోజూ కొడుతున్నట్లు, మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

పాలకోడేరు: మోగల్లు గ్రామంలో ఆదివారం గం గాదేవి జాతర నిర్వహించారు. డిసిసిబి చైర్మన్ పీవీ ఎల్ నరసింహరాజు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉం డాలనికోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సోమవారం అఖండ అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, మంతెన బాపిరాజు, నాగ రామకృష్ణ రాజు, ఎంపీటీసీ సభ్యు రాలు కాటూరి శాంతకుమారి ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వీరవాసరం: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16 వరకు జరగ నున్న స్టూడెంట్స్ ఫెస్ట్ ప్రచార పోస్టర్ను వీరవా సరం గ్రామ సర్పంచ్ చికెలే మంగతాయారు ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉం డాలని అప్పుడు మాత్రమే వారు భవిష్యత్‌లో మం చి లక్ష్యాలను సాధించగలరని అన్నారు. విద్యార్థు లకు స్టూడెంట్స్ ఫెస్ట్‌ను ఎస్ఎఫ్ఐ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్ మాట్లాడుతూ వీరవా సరం విద్యార్థులు,విద్యార్థులు,పెద్దలు మేధావులు, ప్రజానీకం ఈ ఫెస్ట్ ను జయప్రదం చేయాలని కోరారు. సచివాలయం కార్యదర్శి ప్రసాద్, ఎస్ ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు


వేల్పూరు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తణుకు టౌన్: గ్రంథాలయాల ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి విద్యార్థులకు నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని వేల్పూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు కోరారు. సోమవారం నుంచి నిర్వహించే వేసవి శిక్షణ తరగతులకు సంబంధిం చిన పోస్టర్లను ఆదివారం వారు ఆవిష్కరించారు. విద్యార్థులకు గ్రంథాలయాల్లో స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం, చదరంగం, తదితర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని గ్రం థాలయాధికారి వైవీ సాయి బాబా తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకూ ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో కోరా సత్యనారాయణ, రిటైర్డ్ ఏఈ కేఆర్ చక్రధర రావు, తెలుగు పండితులు వాకలపూడి నాగేశ్వర రావు, సీహెచ్ సీతారామయ్య, ఏ ధనరాజు, పీ నగేశ్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి ప్రభుత్వ సాయంపై హర్షం


మాట్లాడుతున్న రాష్ట్ర విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్

పెంటపాడు: స్థానికంగా నిర్మిస్తున్న పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం దేవ దాయశాఖ నిధులు అందించడం హర్షణీయమని ఏపీ విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పెంటపాడులో నిర్మిస్తున్న బ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సాయంతో పాటు, రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ ఆలయానికి నిధులు అందించడం సంతోషమన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణకు ఈ సందర్భంగా పెంటపాడు విశ్వకర్మల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెంటపాడు విశ్వకర్మసంఘ సభ్యులు పాల్గొన్నారు.

పట్టాభిపై ఫిర్యాదు


ఇరగవరం పోలీస్‌స్టేషన్ పట్టాభిపై ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఇరగవరం: తెలుగుదేశం అధికార ప్రతినిధిగా వ్యవ హరిస్తున్న పట్టాభి తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహా రాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరా వుపై చేసిన వ్యాఖ్యలకు పట్టాభిపై కేసు నమోదు చేయాలని ఆదివారం ఫిర్యాదు చేసినట్లు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం పట్టాభి ఓ టీవీ చర్చలో మంత్రి కారుమూ రిని ఉద్దేశించి అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేయడం చాలా దారుణం అన్నారు. పట్టాభిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఏఎస్సై ప్రభాకర్ రావు దీనిపై చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో చవ్వాకుల శ్రీనివాస్ రావు, యంపీటీసీ సభ్యులు మంగెన రామానా యుడు, పాలేశ్వరరావు, కొవ్వూరి శ్రీనివాస్‌రెడ్డి, దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం


దగ్గులూరులో ధాన్యం రాశి వద్ద రైతులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. పాలకొల్లు మండలం దగ్గులూరు, శివదేవు నిచిక్కాల, తిల్లపూడి, లంకలకోడేరు, బల్లిపాడు గ్రామాల్లో ఆదివారం శ్రీనివాస్ పర్యటించి పలు వురు రైతులతో మాట్లాడారు. పంట నష్ట పరిహారం చెల్లించడానికి ఇప్పటికే అధికారులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలిచ్చారన్నారు. నష్టం వివ రాలను నమోదు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని శ్రీనివాస్ వివరించారు.

ధాన్యం విక్రయించేందుకు ఆఫ్‌లైన్ విధానం

వాతావరణం అనుకూలంగా లేనందున ప్రభుత్వం ఆఫ్‌లైన్ విధానంలో ధాన్యం కొనుగోళ్లకు రైస్‌మిల్ల ర్లకు అనుమతులిచ్చారన్నారు. ధాన్యం రాశిని సం చుల కొరత లేకుండా టిప్పర్ ద్వారా రైస్‌మిల్లులకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని శ్రీనివాస్ వివరించారు. అనంతరం ఆయన లంకల కోడేరులోని జడ్డు గాంధీబాబు రైస్‌మిల్లును సం దర్శించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలను పరిశీలిం చారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, దగ్గులూరు సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, మాజీ సర్పంచ్ సప్పరపు కోటేశ్వరరావు, విశ్వనాథం పేరయ్య, శివదేవునిచి క్కాల ఉపసర్పంచ్ ఆకుల నాగ మురళి, జేసీఎస్ మండల కన్వీనర్ పార్సి వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

మేడపాడు వెంకమ్మ జాతర ప్రారంభం

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవతలు వెంకమ్మ, కనకదుర్గమ్మ, జువ్వా లమ్మ అమ్మవార్ల జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. ఆలయ వంశపా రంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో జాతర నిర్వహణ కమిటీ పర్యవేక్షణలో అమ్మ వార్ల ఘటాలకు ఆదివారం రాత్రి గ్రామానికి దక్షిణం వైపున జాతర నిర్వహిం చారు. ఉత్తరం వైపున సోమవారం జాతర నిర్వహిస్తారు. 9వ తేదీ రాత్రి బలి హరణ, ఊయల ఉత్సవం నిర్వహించి అమ్మవార్లను ఆలయ ప్రవేశం చేస్తారు. అప్పటి నుంచి ఐదు రోజులపాటు తీర్థ ఉత్సవాలు నిర్వహించడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయాన్ని హైటెక్ విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

లారీ ఢీకొని మోటార్ సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

పాలకొల్లు సెంట్రల్: మోటర్ సైకిల్‌పై వెళుతున్న తండ్రి కొడుకులను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ముగ్గురికీ గాయాలయ్యాయి. పట్టణం లోని లజపతిరాయ్‌పేటకు చెందిన శంకరాపు దుర్గాప్రసాద్‌కు ఇద్దరు అబ్బాయిలు. దుర్గాప్రసాద్ తల్లి టిడ్కో గృహాల్లో నివాసం ఉంటుంది. దుర్గాప్ర సాద్ తల్లి ఇటీవల కువైట్ నుండి వచ్చిందని తెలిసి ఆదివారం తన ఇద్దరు పిల్ల లను నానమ్మ ఇంటికి తీసుకెళ్తున్నాడు. ఇంతలో పూలపల్లి బైపాస్ రోడ్డులో మసాలా రెస్టారెంట్ వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో దుర్గాప్ర సాద్‌కు తీవ్ర గాయాలవ్వగా తన ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ముగ్గురిని హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దుర్గాప్రసాద్ మామ ఎస్.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ డి.రాంబాబు తెలిపారు.